జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 5-10-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 125 పేజీలు: 4 వెల : రూ.7

# యువశక్తిని వాడుకోవాలి

**జిల్లా తలసరి ఆదాయం పెంచాలి**
**స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు నిర్వహించాలి**
**తీర ప్రాంతాన్ని వాడుకోవాలి**
**వలస సమస్యలను నివారించాలి**
**టూరిజం అభివృద్ధి చేయాలి**
**కాలుష్య రహిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలి**
**వ్యవసాయంలో కొత్త విధానాలు రావాలి**
**పెట్టుబడులు తగ్గించి ఆదాయం పెంచాలి**
**కొబ్బరి అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి**
**మౌలిక వసతులు కల్పించాలి**
**జిల్లా ప్రగతికి పది సూచనలు చేసిన ఎమ్మెల్సీ నర్తు రామారావు**

శ్రీకాకుళం/ కంచిలి, అక్టోబర్ 4 (వార్త): విశేషమైనటువంటి ప్రతిభ కలిగిన ఎంతోమంది యువకులు జిల్లాలో ఉన్నారని వారి శక్తిని వాడుకోవాలని శాసనమండలి సభ్యులు నర్తు రామారావు సూచించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన వికసిత ఆంధ్రప్రదేశ్ - స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంటరీ పై అభిప్రాయ సేకరణలో ఆయన పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధుల అభిప్రాయ సేకరణలో భాగంగా శాసన మండల సభ్యులు రామారావు " జిల్లా ప్రగతికి పది సూచనలు " చేశారు. ఆయన మాట్లాడుతున్నంతసేపు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు, మంత్రి అచ్చం నాయుడు, కూటమి శాసనసభ్యులు నిశితంగా ఆయన సూచనలను విన్నారు. జిల్లా అభివృద్ధికి, స్వర్ణాంధ్రప్రదేశ్ కలలు సాకారం కావాలంటే ప్రభుత్వ ఆదాయంతో పాటు తలసరి ఆదాయం పెరగాలని రామారావు సూచించారు. కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి " ప్రగతికి పది " సూచనలను చేశారు. ఆ వివరాలను పరిశీలిస్తే...

1. 2047వ సంవత్సరం లోగా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చాలంటే, రాష్ట్రంలోని అన్ని వర్గాల ఆలోచనలను, తీసుకొని అందులో అంశాలను ప్రాధాన్యతగా వడబోసి.. ప్రణాళిక బద్ధంగా కార్యాచరణను ఆరంభిస్తే రాబోవు 23 ఏళ్లలో స్వర్ణాంధ్రను సాధించవచ్చు.

2. రాష్ట్రంలో ఇప్పటికే చాలా ప్రాంతాలలో మౌలిక వసతులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ముందు రానున్న మూడు ఏళ్ల కాలంలో యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతుల కల్పనను నిర్వహించాలి.

3. ఇచ్చాపురం మున్సిపాలిటీలో ఈరోజుకి తాగునీటి కోసం పానిపట్టు యుద్ధాలు జరుగుతూ ఉంటాయి. వైద్యం సకాలంలో అందక కిడ్నీ వ్యాధిగ్రస్తులు రోజుకు ఇద్దరు చొప్పున ఉద్దానంలో మరణ మృదంగం మోగుతుంది. ఇక్కడ డయాలసిస్ బెడ్లు యూనిట్లు పెంచాల్సిన అవసరం ఉంది. అలాగే విద్య పారిశుద్ధ్యం



అంశాలపై సుస్పష్టమైన ప్రణాళికలను తయారు చేసి మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పించాలి

4. జిల్లాకు జీవం.. వ్యవసాయం. ఇటువంటి వ్యవసాయ రంగం కుదేలైంది. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా పెట్టుబడులను తగ్గించి.. దిగుబడులు పెరిగే విధంగా వ్యవసాయంలో నూతన విధానాలు, యాంత్రికరణ పై సదస్సులు ఫలప్రదంగా జరగాలి.

5. రాష్ట్రం స్వర్ణాంధ్ర గా మారాలి అంటే ముందుగా ప్రభుత్వానికి ఆదాయం పెరగాలి. జిల్లాలో, రాష్ట్రంలో ఉన్నటువంటి వనరులను వినియోగంలోకి తీసుకువచ్చి, యువశక్తిని వాడుకుంటే స్వర్ణాంధ్ర ప్రయత్నం ఫలిస్తుంది.

6. మన జిల్లా వరకు వస్తే 193 కిలోమీటర్లు విశాల సాగర తీరం.. జాతీయ రహదారి, రైల్వే లైన్ ఉన్నాయి. రవాణా రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తే రాష్ట్రానికి ఆదాయం తో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

7. సాగర తీరంలో బీచ్లు ఆధునీకరణ, సుందరీ కరణ చేపట్టాలి. చిన్న చిన్న ప్రాజెక్టులను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలి.

8. దేశంలో ఏ ప్రాంతంలో లేని విధంగా శ్రీకాకుళం జిల్లా నుంచి లక్షలాదిమంది పొట్ట చేతి



పట్టుకుని వివిధ రాష్ట్రాలకు వలసలు వెళ్లారు. అటువంటి వారి కోసం పరిశ్రమలను ఏర్పాటు చేసి, స్థానికంగా ఉపాధి కల్పించాలి.

9. జిల్లాలో అత్యధికంగా జీడి కొబ్బరి మామిడి సాగు జరుగుతుంది. వాటి అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేయాలి. ఒక మాటలో చెప్పాలంటే, పారిశ్రామికంగా జిల్లాను అభివృద్ధి పరచాలి. అప్పుడే, రాష్ట్రానికి ఆదాయంతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి తలసరి ఆదాయం అభివృద్ధి చెంది స్వర్ణాంధ్ర కలలు సాకారం అవుతాయి.

10. పర్యాటకంగా జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఆ దిశగా జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టి పర్యటక రంగానికి పెద్దపీట వేయాలి.

పైన చెప్పిన ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలన చేసి ఆ దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తే జిల్లా సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని వివరించారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## బాధిత వ్యక్తికి ఆర్థికసాయం అందజేత



బామిని, అక్టోబర్ 4, (వార్త): మండలంలో ఘనసర గ్రామానికి చెందిన పాత్రో తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయాడు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న అతనికి గ్రామ జనసేన యువత సహకారం అందించింది. వారు సమకూర్చిన రూ.9000 ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో జనసేన మండల ప్రధాన కార్యదర్శి మాడపాన అనిల్ కుమార్, వినోద్ కుమార్, రఘు, రాజేష్, మోహన్ రావు, మిన్నారావు, సంతు, నారాయణ, రాజు, వాసు తేజ, ఉపేంద్ర, నవీన్, చైతన్య మిన్నారావు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చిన మేరకు అమలు చేస్తున్న జిల్లా ఎస్పీ



### ప్రతి శుక్రవారం ప్రజా పిర్యాదులు స్వీకరణ రారేమో అనుకున్న బాధితులకు నమ్మకం ఇది కొత్త ఎస్పీ విధానం..

పలాస, అక్టోబర్ 4, (వార్త): ప్రతీ శుక్రవారం ప్రజలకు అందుబాటులో జిల్లా ఎస్పి శ్రీకాకుళం జిల్లా ఎస్పీ ఇచ్చిన మాటకు అనుగుణంగా సమస్యలు పరిష్కారం చేసినందుకు వీలుగా వారంలో ప్రతి శుక్రవారం వస్తానని చెప్పిన హామీను తుఛా తప్పకుండా అమలు చేసినటువంటి ఘనత కొత్త ఎస్పీ మహేశ్వర్ రెడ్డికి దక్కుతుంది. అని చెప్పక తప్పదు. ఈ మేరకు శుక్రవారం కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..జిల్లా ఎస్పీ శ్రీ కె.వి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ ప్రతి శుక్రవారం కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో గల పరిసర ప్రాంతాల ప్రజల కోరకు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో ప్రజల ఫిర్యాదులు పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి అందుబాటులో ఉండి ప్రజా ఫిర్యాదులు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుంది.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వ్యయ ప్రయాసలు, సమయాన్ని వృధా చేసుకుని జిల్లా కేంద్రానికి రావద్దని ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో నిర్వహించే మీకోసం కార్యక్రమానికి హాజరై ప్రజలు సమస్యలు తెలుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.అక్టోబరు 4వ తేది శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ (మీకోసం) కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ స్వయంగా 8 మంది పిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని,వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను ఎస్పీ ముందు బాధితలు విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి,సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల వివరాలు కుటుంబ తగాదాలపై ఒకటి, ఎస్సీ ఎస్టీ పిర్యాదు అంశంపై ఒకటి, మోసపూరితమైన అంశాలపై రెండు, ఇతరత్రా అంశాలపై నాలుగు ఫిర్యాదులు అందాయి.

# సాయం చేయడానికి అడ్డు కాదు దూరం



### విశాఖ వెళ్లి సాయం అందించిన స్పందన ఫౌండేషన్

సంతబొమ్మాళి, అక్టోబర్ 4 (వార్త): మండలం బడే కుప్పన్నపేట కార్య స్థానంగా పనిచేస్తున్న కెపి స్పందన ఫౌండేషన్ కోటబొమ్మాళి మండలం సరియాబొడ్డపాడు గ్రామానికి చెందిన రోణంకి యుగంధర్‌కు శుక్రవారం సాయం అందించింది. పేదింటి యుగంధర్ 22 సంవత్సరాల వయస్సులోనే తీవ్ర ఫైలేరియా కారణంగా అనవసర కండర కణజాలం విపరీతంగా పెరిగి కుడి కాలు మొత్తం తీవ్రంగా వాచిపోయింది. ఆరు ప్లాస్టిక్ సర్జరీలు అసరమని వైద్యులు చెప్పగా గత 70 రోజులుగా హాస్పిటల్ లోనే వుండి తల్లిదండ్రులు వైద్యం చేయిస్తున్నారు. ఇప్పుడు రెండు సర్జరీ లు అయ్యాయని మిగతావి పూర్తి అయ్యేంత వరకు పొట్ట గడవడానికి, మందులు ఖర్చులు కోసం స్పందన ఫౌండేషన్ ను ఆశ్రయించగా ఆ సంస్థ ప్రధాన క్రియాశీల సభ్యులు షణ్ముఖ మాస్టర్ విశాఖ కె జి హెచ్ కు వెళ్లి రూ. 10వేలు అందించారు. ఇంతకు ముందు బాధ్యులకు మూడు సార్లు విశాఖ వెళ్లి సాయం చేసామని కుల,మత, ప్రాంతాలకు అతీతంగా సేవచేయడమే స్పందన ఫౌండేషన్ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సాయంలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మేఘవరం ఫీల్డ్ అసిస్టెంట్‌లపై విచారణ



సంతబొమ్మాళి, అక్టోబర్ 4 (వార్త): మేఘవరం పంచాయతీకి చెందిన గంట గోవిందరావు, సూరాడ శ్రీదేవి లపై మేఘవరం చెందిన పరపటి రాజశేఖర్ రెడ్డి, సూరాడ రాయుడు గత నెల 25న గ్రీవెన్స్ లో కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉపాధి హామీ ఎపిడి ఎం. శైలజ శుక్రవారం మేఘవరం సచివాలయంలో విచారణ చేపట్టారు. స్థానిక సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాస రెడ్డి అధ్యక్షత న గ్రామ సభ నిర్వహించారు. ఈ విచారణలో ఫిర్యాదారులు తెలిపిన అభయోగాలపై విచారణ చేపట్టి మొదట ఫిర్యాదు దారుల వివరణ ను ఏపిడి శైలజ నమోదు చేశారు. ఈ విచారణలో ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్ లు పై పనికి రాని వారికి మస్టర్ లు వేశారని, విదేశాల్లో ఉన్న వారికి మస్టర్ లు వేశారని అన్నారు. పోర్టు ప్రారంభోత్సవము మీటింగు కు వేతన దారులను పంపించి మస్తర్లు వేసి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని వారి పై ఆరోపించారు. 400 మొక్కలు నాటమని చెప్పి బిల్లులు చేసుకుని ఒక్క మొక్క కూడా లేదని వారు ఆరోపించారు. టీడీపీ కి చెందిన వేతన దారుల జాబ్ కార్డులు తొలగించారని అన్నారు. అనంతరం ఫిర్యాదుదారులు లేవనెత్తిన ఆరోపణల పై ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్ లు శ్రీదేవి,గోవింద రావు ల ను ఏపిడి వివరణ కోరగా పని కి రాని వారికి మస్టర్ లు వేయలేదని,400 మొక్కలు నాటిన తరువాత చనిపోయాయని వారు తెలిపారు. పోర్టు మీటింగ్ కి వెళ్ళిన వారికి ఎటువంటి మస్టర్ లు వేయలేదని వారు తెలిపారు. విచారణ రిపోర్ట్ ను పిడి కు అందిస్తామని ఏపిడి శైలజ తెలిపారు. ఈ విచారణలో ఎంపీటీసీ సూరాడ రాజారావు, ఏపిఒ పి.నరసింహ మూర్తి, ఈ. సి.ధర్మారావు,పంచాయతీ కార్యదర్శి కె.విద్యా పాల్గొన్నారు.

# అలరించిన నాట్య ప్రదర్శన

ఇచ్ఛాపురం, అక్టోబర్ 04, (వార్త): గ్రామ దేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి పూజా కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులు చేసిన కూచిపూడి భరతనాట్యం అందరినీ అలరించాయి. కార్యక్రమానికి ముందుగా అమ్మవారి మూలవిరాట్ ఎదురుగా అయిగిరి నందిని పాటతో ప్రారంభమై సాంస్కృతిక వేదిక వద్ద మహాగణపతిం అఖిలాండేశ్వరి అష్టలక్ష్మి మహా కనకదుర్గ శివోహం వచ్చెను అలివేలు మంగ భావములోన అదివో అల్లదివో జీయర్ జీయర్ చివరిగా అమ్మవారి ఎదురుగా శ్రీ లలితా హారతి పాటలకు చిన్నారులు చక్కని హావభావాలతో అద్భుత నృత్యాలు చేసి భక్తులను మంత్రముగ్ధులను చేశారు. సుమారు 45 మంది చిన్నారులు ఈ నాట్యంలో పాల్గొన్నారు. నాట్య గురువు శృతి పట్నాయక్ చిన్న గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరిగా కళాకారులకు స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ అభివృద్ధి కమిటీ సత్కరించారు.




## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు క్రీడాకారులు




ఇచ్ఛాపురం, అక్టోబర్ 4, (వార్త): ఎస్‌జిఎఫ్ఐ అండర్ 17 విభాగంలో నలుగురు చిన్నారులు రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎన్నికయ్యారు. ఆసి రేవంత్ రెడ్డి అండర్ 76 కేజీ విభాగంలో, నీలాపు భగవాన్ అండర్ 51 కేజీ విభాగంలో, తిప్పన జీవన్ అండర్ 47 కేజీ విభాగంలో మరియు చాట్ల గిరి అండర్ 45 కేజీ విభాగంలో శ్రీకాకుళం జిల్లా తరఫున ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు పయనం అవుతున్నారు. ఈ పోటీలు ఈ నెల 6 నుండి 08 వరకు చిత్తూరు జిల్లా తిరుపతిలో జరుగుతున్నాయి. ఎన్నికైన విద్యార్థులకు శుక్రవారం స్థానిక తైక్వాండో క్లాస్ ఆవరణలో కోచ్ దుర్గాప్రసాద్ సమక్షంలో కౌన్సిలర్ ప్రతినిధి విజయభాస్కర్ రెడ్డి, బత్తిన కృష్ణయ్య, పేరెంట్స్ బి సూరిబాబు, ఢిల్లీ, గుర్నాథ్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్ళటానికి డాక్టర్ ప్రతిభ ప్రియా ఆర్థికంగా సహాయం చేశారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు జ్ఞాన భారతి విద్యార్థులు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 04, (వార్త): జ్ఞాన భారతి సిబిఎస్ఈ సీనియర్ సెకండరీ స్కూల్ నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవలే శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడాంశాలలో అత్యంత ప్రతిభ చూపి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. డిస్కస్ త్రో క్రీడాంశం లో అఖిల్ యాదవ్, 100 మీటర్ల హర్డిల్స్‌లో లతా శ్రీ, యోగాలో పి జగదీష్ రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సెక్రెటరీ, సీఈవో జోహార్ ఖాన్ ఎంపికైన విద్యార్థులను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

## నరసన్నపేటలో మండల సర్వసభ్య సమావేశం




నరసన్నపేట, అక్టోబర్ 4 (వార్త): నరసన్నపేట మండలం కేంద్రంలోని ఎంపీడీఓ మధుసూదనరావు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మురళీధర్, జెడ్పీటీసీ అన్నపూర్ణ హాజరయ్యారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు కోరారు. అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా పనిచేయాలన్నారు. వ్యవసాయ సాగుపైనా ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని కోరారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ఏసిఆర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 04 (వార్త): బెల్లుపడ నుంచి ఈదుపురం వెళ్ళె రోడ్డు నందీవిహార్‌లో దివంగత ఆశి చలపతి రెడ్డి ఆరో వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థంగా కుమారులు ఆశి గిరి రెడ్డి, ఆశి నాగిరెడ్డి ఏసిఅర్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో స్నేహితులు, ఆశి చిరంజీవి రెడ్డి, ఆశి లీలారాణి, పిలక సంతు, నందికి జాని, పిలక యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న దుర్గాదేవిగా సుధీష్ణ ప్రతిభ



సోంపేట, అక్టోబర్ 4 (వార్త): సోంపేట మండలం కొర్లాం గ్రామానికి చెందిన కూచిపూడి నర్తకి మాల్యాడ సుధీష్ణ కొత్తమ్మ తల్లి ఉత్సవాలు సంధర్భంగా కోటబొమ్మాలిలో ప్రదర్శించిన దుర్గా దేవి నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. కూచిపూడి తో పాటు భరతనాట్యం క్లాస్ మాస్ తదితర నృత్య ప్రదర్శన లో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన చిన్నారి సుధీష్ణ కొర్లాం వగొనకపాడు ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. కొత్తమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్న వివిధ రంగాల్లో చెందిన ప్రముఖులు అభినందించారు .నృత్యంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన చిన్నారి సుధీష్ణకు కొర్లాం జాగృతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాంబుడ్డి గణపతి ,సక్కోలు జానపద సాహిత్య కళావేదిక, గిడుగు రామ్మూర్తి జానపద కళాపీఠం సభ్యులు అభినందించారు.

## విద్యార్థులు రాయితీ పాస్‌లు పొందండి




శ్రీకాకుళం టౌన్ అక్టోబర్ 04, (వార్త): ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థినీ,విద్యార్థులకు ఆర్టీసీచే జారీ చేయబడే ఉచిత,రాయితీ బస్ పాసుల కోసం పాత వెబ్ సైట్ స్థానంలో, కొత్తదానిని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పరిధిలో నెల సీజన్ టిక్కెట్ (ఎంఎస్ టి) లపై తిరిగే ప్రయాణీకులకు పాసుల మంజూరు మరింత సులభతరం చేసేందుకు వెబ్ సైట్ పనితీరును, నాణ్యతను మెరుగు పరుస్తున్నట్లు తెలిపారు. ఈ వెబ్సైట్ ఈ నెల 5,6వ తేదీలలో పని చేయదని, 7వ తేదీ నుంచి యధావిధిగా బస్ పాసుల జారీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కొత్త పాసులు మంజూరుకై విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థ నుంచి స్టడీ సర్టిఫికెట్, బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు నకలు ప్రతిని తీసుకుని ఆన్లైన్ లో 'apsrtcpass.in" వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకుని, పలాస, టెక్కలి, శ్రీకాకుళం బస్ స్టేషన్లలో గల బస్ పాస్ కౌంటర్ వద్దకు వచ్చి, రాయితీ బస్ పాస్ లను పొందవచ్చని తెలిపారు.

## రోడ్డుకు మరమ్మతులు



సంతబొమ్మాళి, అక్టోబర్ 4 (వార్త) : మండలంలో మరువాడ పంచాయతీ గుడ్డి మీద పేట వద్ద కోతకు గురైన రోడ్డుకు సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు శుక్రవారం మరమ్మతులు చేయించారు. దాసురాజు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు గుడ్డిమీద పేట గ్రామానికి వెళ్లే రహదారి మలుపు వద్ద నీటి ప్రవాహానికి రోడ్డు కోతకు గురైందని, దీంతో గత వారం రోజులుగా వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రయాణానికి ఇబ్బంది ఏర్పడిందన్నారు . ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా పైపులు ఏర్పాటు చేశామని, రహదారి మరమ్మతులు చేశామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు.నూకయ్య, వార్డ్ మెంబర్ గంట. భీమారావు, ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయ, టిడిపి నాయకులు ధనరాజు,వీరభక్తులు,వల్లభరావు పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విక్టోరియా మహల్ ఆకృతిలో ఎర్రముక్కాం దుర్గా మండపం



సోంపేట, అక్టోబర్ 4, (వార్త): సోంపేట మండలం ఎర్రముక్కాం గ్రామంలో విక్టోరియా మహల్ ఆకృతి లో రూపుదిద్దుకున్న దుర్గా మండపం భక్తులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది . ఇదే గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు కోనేటి జగన్ నవదుర్గా పూజా మహెూత్సవాల సందర్భంగా .ఇటు ఆధ్యాత్మికత అటు సాంకేతిక పరిజ్ఞానాన్ని మేలవించి అప్పటి బ్రిటిష్ పాలకుల హయాంలో పశ్చిమబెంగాల్ విక్టోరియా మహారాణి జ్ఞాపకార్థం నిర్మించిన ఈ మహల్ అచ్చం దాన్ని పోలిన అనుభూతిని కలిగేలా మండపాన్ని రూపుదిద్దారు. ప్రతి ఏటా దుర్గా మండపాన్ని భిన్నమైన ఆకృతిలో రూపుదిద్దడం ఇక్కడ కళాకారులకు ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది విక్టోరియా మహల్ ను పోలిన వేసిన సెట్ విశేషంగా ఆకట్టుకుంటుంది. స్థానిక యువకులు సహకారంతో రూపుదిద్దుకున్న ఈ మండపాన్ని ఒకసారి చూసి వెళ్లాలని చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు వస్తూ పోతున్నారు.కళాకారుడు జగన్ ప్రతిభను గ్రామస్తులు కొనియాడారు. దుర్గాదేవి శరన్నవరాత్రులు గురువారం ప్రారంభమయ్యాయు ,సోంపేట ,మందస మండలాల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు ,తొలిరోజు రాత్రి ఎకువూరు గ్రామానికి చెందిన బడె హేమరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.ఈనెల 12 వరకు ప్రతీరోజూ రాత్రులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పూజా కమిటీ తెలిపింది ,దుర్గపూజలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ లారీలు రాకుండా అడ్డుకున్న జనసేన పార్టీ



పలాస అక్టోబర్ 4 (వార్త): గత కొంతకాలంగా టోల్ గేటు వద్ద ఫీజు చెల్లించకుండా ఎగగొట్టడానికి వీలుగా కొందరు లారీ డ్రైవర్లు బెండు గేటు మీదగా కాశిబుగ్గ టౌన్ ద్వారా కోసం జంక్షన్ మీదుగా జాతీయ రహదారిపై లారీ నడుస్తున్నాయి. ఇదంతా టోల్ గేట్ ఫీజు ఎగ్గొడ్డానికి అందరికీ తెలిసిన విషయమే. అయితే ఈ సమస్యపై జనసేన పార్టీ గత కొంతకాలంగా అక్రమంగా వస్తున్న లారీలను అడ్డుకోవాలని ఉద్దేశంతో శుక్రవారం జనసేన పార్టీ టీంఅక్రమంగా వచ్చే లారీలను అడ్డుకున్నారు.. దీనికి సంబంధించి కాశీబుగ్గ పోలీస్లకు ఫిర్యాదు చేశారు.వివరాలు ఇలా ఉన్నాయి. కాశీబుగ్గ టౌన్లోకి భారీ వాహనాలు అనధికార ప్రవేశం నిలుపుదల పై టీం-జనసేన పార్టీ

### కాశీబుగ్గ పోలీస్‌లకు పిర్యాదు

ముందు అడుగు వేసింది. పలాస కాశీబుగ్గ మునిసిపాలిటీలోకి గత కొంత కాలంగా లక్ష్మీపురం టోల్ రుసుమును దాటవేయడానికి హైవే నుండి ధరి మళ్లించి కాశీబుగ్గ టౌన్ రోడ్డులోకి ఎటువంటి అనుమతి లేని భారీ వాహనాలు ప్రవేశిస్తుండటం వల్లనా అసలే అంత అంత మాత్రం ఉన్న రోడ్లు పడిపోతున్నాయి, టౌన్ లో ట్రాఫిక్ జాం అవుతోంది, ఎల్ సి గేటు దగ్గర ప్రజల గంటల కొద్ది పడిగాపులు కాస్తున్నారు, చదువుకునే పిల్లలకి రోడ్ దాటేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి...ఇటవల జరుగుతున్న రోడ్ ప్రమాదాలు కూడా అధికం అవుతున్నాయి అని జనసేన పార్టీ గత కొంత కాలంగా పదే పదే సామాజిక మాధ్యమాల్లో ప్రస్తావించడం అందరికి విదితమే..శుక్రవారం వాటిని టౌన్ లోకి రాకుండా నియంత్రించే భాగంలో పలాస పోలీస్ వారి కార్యాలయానికి పలాస నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోన కృష్ణారావు, జనసేన నాయకులు తుంగాన దేవ ,ప్రదీప్, పత్తి ఉదయ్ కిరణ్, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యుడు గిరీష్, యువజన నాయకుడు శ్రీకాంత్ తదితరులు అధ్వరియంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మోహన్ గారికి వినతిపత్రం ఇచ్చారు. ట్రై యాక్సిల్, ట్రిపుల్ యాక్సిల్ వెహికల్స్ ని కాసే సమర్థ్యం మన టౌన్ రోడ్లకి లేదు అని కాశీబుగ్గ పాత హైవే మీద ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి అని కోసంగిపురం నుండి బెండి హైవే మళ్లింపు ప్రాంతాల వరకు తక్షణమే కఠినమైన ట్రాఫిక్ పెట్రోలింగ్ అవసరం అని వారు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు.

# వ్యవసాయ సిబ్బంది సూచించిన మందులే వాడాలి

సోంపేట ,అక్టోబర్ 4, (వార్త): వ్యవసాయ సిబ్బంది, ఆర్బీకె సహాయకులు సూచించిన మందులే పంటలకు రైతులు ఉపయోగించాలని మండల వ్యవసాయ అధికారి బి.నరసింహమూర్తి కోరారు. మండల వ్యాప్తంగా...ప్రస్తుతం వరి పై.చీడపీడలకు అనుకూల వాతావరణం ఉన్నందున..అన్ని గ్రామాల్లో చీడపీడల ఉనికి,వ్యాప్తి మీద వ్యవసాయ సహాయకులతో శుక్రవారం అత్యవసర సర్వే నిర్వహించి విస్తృత అవగాహన కల్పించారు. అధిక ఉష్ణోగ్రతలు,గాలిలో తేమ, చిరుజల్లులు, అవసరం కంటే ఎక్కువ నత్రజని వాడకం,గట్లమీద కలుపుమొక్కలు పెరుగుట..చీడపీడలను దోహదపడతాయని వివరించారు. ప్రస్తుతం పొడ తెగులు,బ్యాక్టీరియా ఎందుతెగులు, ఆకుముడత ఉనికి ఉన్నట్లు గుర్తించారు.గట్లు శుభ్రం చేసుకోవాలని, తెగుళ్లు గుర్తిస్తే నత్రజని వాడకం వాయిదా వేయాలని, చిరుపొట్ట దశలో పొటాష్ వాడాలని తెలిపారు. వ్యవసాయ సహాయకులు సిఫారసు చేసిన మందులే వాడాలని, మందుల దుకాణాల్లో సిఫారసు చేసిన




నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు. పిచికారీ చల్లని వేళల్లో నే చేయాలని, ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణం తప్పక వాడాలని తెలిపారు. పొడ తెగులు కు హెక్సాకోనాజోల్ 2మిల్లీ లీటర్లు ప్రస్తుతం వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## టెట్ పరీక్షకు 58 మంది గైర్హాజరు

నరసన్నపేట, అక్టోబర్ 4 (వార్త): నరసన్నపేట పట్టణంలోని కోర్ టెక్నాలజీ ఎగ్జామ్స్ సెంటర్లో శుక్రవారం టెట్ పరీక్ష నిర్వహించారని ఎంఈఓ దాలినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 330 మందికి 299 మంది హాజరయ్యారని, 31 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించే పరీక్షకు 330 మందికి 303 మంది హాజరయ్యారని 27 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయన్నారు.



## జిల్లా ప్రజలకు నాణ్యమైన
# విద్య, వైద్యం అందించాలి

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి




శ్రీకాకుళం, అక్టోబర్ 4, (వార్త): జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2024-29కి జిల్లా, మండలస్థాయి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు గారు మరియు ఇతర శాసనసభ్యులు, కలెక్టర్ గారు జాయింట్ కలెక్టర్ గారు కలిసి సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గారు మాట్లాడారు. నాణ్యమైన విద్య, వైద్యం విషయంలో జిల్లాలో ఇంకా వెనకబడి ఉన్నామని తెలిపారు. కొన్ని పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ప్రభుత్వంతో పాటు కొన్ని ప్రయివేటు సంస్థల భాగస్వామ్యంతో నాణ్యమైన బోధన దిశగా అడుగులు వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీకాకుళం జిల్లా వ్యవసాయాధిత జిల్లా అని నూటికి 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. కానీ వ్యవసాయంలో ఇంకా పాత సంప్రదాయ పద్ధతులనే వినియోగించడం వలన నష్టాలు చవి చూడాల్సి వస్తోందని చెప్పారు. వ్యవసాయంలో నూతన పద్ధతులు, పరికరాలు, యంత్రాలు వినియోగించడం ద్వారా కూలీల కొరతను అధిగమించవచ్చునని తెలిపారు. ఈ అధునాతన యంత్రాల వినియోగంపై యువతకు శిక్షణ ఇస్తే వ్యవసాయ రంగంలో కూడా మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని వివరించారు. వ్యవసాయంలో అధికంగా ఎరువులు, పురుగు మందులు వాడకాన్ని అరికట్టేలా రైతుల్లో చైతన్యం కలిగించాలని కోరారు. జిల్లాను తీవ్రంగా పట్టిపీడిస్తున్న సమస్యల్లో సామాజిక మరుగుదొడ్లను వినియోగించక పోవడం కూడా ఒకటి ఉందని తెలిపారు. దీని వలన గ్రామాల్లో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని చెప్పారు. అలాగే తడి, పొడి చెత్తను సేకరించి రీసైక్లింగ్ చేయాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు చైతన్యం తీసుకురాకుంటే పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. 2047 నాటికి వికసిత భారత్, స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా గ్రామాల్లో కనీస మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు.

## పల్లివూరు నూతన రేషన్ డిపో ప్రారంభం



వజ్రపుకొత్తూరు, అక్టోబర్ 4, (వార్త): వజ్రపుకొత్తూరు మండలం పల్లివూరు పంచాయతీలో శుక్రవారం నూతన రేషన్ షాపును వజ్రపుకొత్తూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సూరాడ మోహన రావు, గోవిందపురం మాజీ పిహెచ్సి చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎంఎల్ఏ, అధికారులు దృష్టికి తీసుకువెళ్లామని, దీనిపై అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారం చేశారని చెప్పారు. ఎంఎల్ఏ కృషి ఫలితంగా గ్రామ ప్రజలకు ఇబ్బందులు తొలిగి పోయావని అన్నారు. త్వరలోనే రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ శిరీషాతో శ్రీనివాసుని సేవలో మందస నాయకులు



మందస, అక్టోబరు 4 (వార్త): పలాస నియోజకవర్గం ఎంఎల్డీ గౌతు శిరీషా, వెంకన్నచౌదరి దంపతులతో పాటు తెలుగుదేశం పార్టీ మందస మండల నాయకులు తిరుమల-తిరుపతి వెంకటేశ్వరుని దర్శించుకున్నారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎన్డీఏ కూటమి ఎంఎలీ శిరీషా ఆధ్వర్యంలో వీరంతా స్వామివారిని దర్శించుకుని, పూజలు చేశారు. కూటమి అధికారంలోకి రావడానికి విషేషంగా కృషి చేసి, ముఖ్య భూమిక పోషించిన మందస మండల నాయకులతో ఎంఎల్ఏ శిరీషా, వెంకన్నచౌదరి దంపతులు శ్రీనివాసుని సేవ చేసి, మొక్కలు తీర్చుకున్నారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం స్థాపించడంలో కీలక పాత్ర పోషించిన టీడీపీ మందస మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, కార్యదర్శి లబ్బ రుద్రయ్య, దాసరి తాతారావు, ముడిమించి నవీన్కుమార్, మండల లచ్చయ్య, ముంజేటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పలాసలో అక్రమ భారీ భవంతులు

### మూడు ఫ్లోర్లుకు అనుమతి
### రెండు ఆంతస్తులు అదనపు నిర్మాణం
### పొంచి ఉన్న ప్రమాదం



పలాస, అక్టోబర్ 4, (వార్త): శర వేగంతో అభివృద్ధి చెందు తున్న పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం ప్రస్తుతం గ్రేడ్ టు గా ఎదిగిన పలాసలో సర్కార్ నిబంధనలు అమలు కావడం లేదు. ముఖ్యంగా జంట పట్టణాల్లో ప్రస్తుతం జరుగుతున్న భవన నిర్మాణాలు అక్రమ పద్ధతిలో జరుగుతున్నాయని గత కొంత కాలంగా విమర్శలు ఉన్నాయి. ఇక్కడ గృహాలు, భవనాలు నిర్మాణాలు కు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి నుంచి తీసుకున్న అనుమతులకు బిన్నగా భవన నిర్మాణాలు జరతున్నాయి.

నిజానికి మూడు ఆంథస్తులకు అనుమతులు పొంది అదనంగా మరో రెండు ఫ్లోర్లు నిర్మాణం చేస్తున్నారు. ఇలా అక్రమంగా బహుళ ఆంథస్తులు నిర్మాణం జరిగితే పరిసరాల్లో నివాసముంటున్నా వారంతా భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా గాంధీ నగర్, పదనాపురము ఎదుర్గా అంతే కాకుండా నెహ్రూ నగర్ ఎల్ఐసీ కార్యాలయము వెనుక భాగంగా అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. అదనంగా అక్రమంగా బహుళ ఆంథస్తులు పై అధికారులు నోటీసులు ఇచ్చి మమ అనిపిస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సిక్కోలు ఎమ్మెల్యేను కలిసిన పలాస పైల దంపతులు

పలాస, అక్టోబర్ 4, (వార్త): శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ను పలాస ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ పైల దంపతులు పైల జవహర్ ధనుశ్రీ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుక్రవారం జవహర్ మాట్లాడుతూ తమ కుటుంబానికి శ్రీకాకుళం ఎమ్మెల్యేకు మంచి సంబంధం ఉందని వివరించారు. అయిన గ్రామానికి సర్పంచ్ గా ఉన్నప్పుడు ఆ పంచాయతీను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేశారని గుర్తు చేసారు. గ్రామ సేవలు మేరకు ప్రజలు దీవించి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గుండు శంకర్ ను ప్రజలు గెలిపించాలరని పైల జవహర్ దంపతులు వివరించారు. గొండు శంకర్కు ఉద్దాన ప్రాంతానికి సంబంధం ఉందని గుర్తు చేశారు. అభివృద్ధి రాజకీయాలకు అతీతంగా ఉండాలని నమ్మిన వ్యక్తి అని ఎమ్మెల్యే ను కొనియాడారు.



# అధికారులు దృష్టికి పలు సమస్యలు




నరసన్నపేట, అక్టోబర్ 4 (వార్త): నరసన్నపేట మేజర్ పంచాయతీ గ్రామసభలో టౌన్లో పలు సమస్యలపై అధికారులు దృష్టికి బోర్డు దృష్టికి తీసుకుని రావడం జరిగినది అని రాష్ట్ర వాణిజ్య కమిటీ కార్యదర్శి వెంకట్రావు తెలిపారు. కుక్కలు పందులు కుక్క కాటుకు ప్రజలు గురవుతున్నారు మరియు పంది మాంసం గోమాంస విక్రయాలు సత్యవరం అగ్రహానికి దగ్గరగా జరుగుతున్నవి అగ్రహారం గౌరవం కాపాడాలని అలాగే రోడ్లు డ్రైన్స్ కొన్ని వీధుల్లో పూర్తిగా అధ్వానంగా ఉన్నాయి తెలుగుదేశం సానుభూతిపరులు ఉన్న వీధుల్లో పూర్తిగా రోడ్లు గత ఐదు సంవత్సరాలలో వేయలేదు పంచాయతీ పరిపాలన పార్టీలకు అతీతంగా జరగాలి అలాంటి వీధుల్లో తక్షణమే రోడ్లు వేసే పని చేపట్టాలి 16 వ వాద్య సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ అకౌంట్లో జమ చేయడం జరిగిందని గతంలో పంచాయతీ నిధులు దారి మళ్లించారని, గౌరవ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం నిధులు పంచాయతీ ఎకౌంట్కు జమ చేశారని, పార్టీలకు అతీతంగా ఈ రాష్ట్రంలో 90% పంచాయతీలు వైకాపాలనలో ఉంది అయినా గ్రామ అభివృద్ధి అని ముఖ్యమంత్రి మంచి ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. మీరు కూడా అలాగే ఆదర్శంగా ముందుకు వెళ్లాలి వచ్చే గ్రామ సభ నాటికి చర్యలు తీసుకోవాలి అని కోరారు.

## నరసన్నపేటలో వ్యక్తిపై కేసు



నరసన్నపేట, అక్టోబర్ 4 (వార్త): నరసన్నపేట మండలంలోని గోపాలపెంట గ్రామంలో శుక్రవారం చిరంజీవిపై కేసు నమోదు చేశామని ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకుని, ఇసుక వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. పోలీసులకు ముందు వచ్చిన సమాచారం మేరకు మాటువేసి పట్టుకున్నామని తెలిపారు. ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఉచిత కంటి ఆపరేషన్లకు 28 మంది ఎంపిక



నరసన్నపేట, అక్టోబర్ 4 (వార్త): నరసన్నపేట మండలంలోని ఉర్లాం పీహెచ్‌సీలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యులు డా. సుజాత, కంటి వైద్య నిపుణులు రాజు తెలిపారు. 96 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 28 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశామన్నారు. వీరికి విశాఖపట్నంలోని ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్స్ చేస్తారని తెలిపారు.

## ఇసుక లారీ పట్టివేత




వంగర, అక్టోబర్ 4 (వార్త): అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పట్టుకొని కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు, డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ షేక్ శంకర్ శుక్రవారం తెలిపారు. వంగర మండలంలోని తలగాం గ్రామ సమీపంలో ఉన్న ఇసుక రేవు నుండి ఈ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు తెలుసుకొని పట్టుకున్నారు. తదనంతరం ఎస్సై శంకర్ మాట్లాడుతూ, అక్రమ ఇసుక దందా వంగర మండలంలో ఎక్కడ జరిగిన తెలియజేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ విధంగా సచివాలయం పోలీసులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఆయనతోపాటు హెడ్ కానిస్టేబుల్ సన్యాసినాయుడు తదితరులు ఉన్నారు.

## దేవి నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న ధర్మాన తేజ



సారవకోట, అక్టోబర్ 4 (వార్త): శరన్నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా సారవకోట గ్రామంలో మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొని దుర్గాదేవిని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ దర్శించుకున్నారు. ఆయనతోపాటు సారవకోట గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, వెంకటాపురం సర్పంచ్ కొర్ను హేమంత్ , సారవకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దువ్వారి జయరాం,ధర్మాన పూర్ణ, ఇసై హేమంత్, జమానా నీలయ్య గారు,సిరిపురం అప్పలనాయుడు, మామిడి ఆనందరావు, పిళ్ళా నందకిషోర్, గొంటి శంకర్, టోంప యరయ్యా, సిద్ధ సింహాచలం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు నరసన్నపేట విద్యార్థి



నరసన్నపేట, అక్టోబర్ 4 (వార్త): జాతీయస్థాయిలో ఢిల్లీలో జరగనున్న ఫుట్బాల్ పోటీలకు నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని పుష్పలత ఎంపికైందని ప్రిన్సిపల్ పి.లత, పిఈటీ భోగేశ్ గురువారం తెలిపారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఆమె గెలుపొందిందని వివరించారు. ఢిల్లీ నోయిడా లో ఈనెల 9 నుంచి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటుందన్నారు.

## అల్లాడపేటలో తాగునీటి సమస్యలకు చెక్



జలుమూరు, అక్టోబర్ 4 (వార్త): గ్రామాలలో తాగునీటి సమస్య పరిష్కరించే దిశగా అన్ని విధాల కృషి చేయడం జరుగుతుందని ఎంపీపీ వాన గోపి తెలిపారు. శుక్రవారం జలుమూరు మండలం అల్లాడపేటలో బోరు బావి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉన్న ధర్మాన కృష్ణ దాస్ ఆదేశాల మేరకు పనులు చేపడుతున్నామన్నారు. సుమారు రూ. 2 లక్షలతో రెండు బోర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్పంచ్ కళ్యాణం శ్రీను పాల్గొన్నారు.

## ఫిర్యాదు చేసినా లోగోలు తొలగించని అధికారులు

జలుమూరు, అక్టోబర్ 4 (వార్త): కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 100 రోజులు దాటినా ఇంకా కొన్ని గ్రామ సచివాలయాలపై మాజీ సీఎం బొమ్మలు, నవరత్నాల లోగోలు కనిపిస్తున్నాయి. దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా జోనంకి గ్రామ సచివాలయం నిలుస్తోంది. ఇంకా సచివాలయ అధి కారులు జగన్ సేవలో తరిస్తున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని టీడీపీ నాయకుడు జి.ప్రసాదరావు తదిత రులు పేర్కొంటున్నారు. దీనిపై ఎంపీడీవో కె.అప్పలనాయుడును వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, సీఈవోతో మాట్లాడి జగన్ ఫొటోలు, లోగోలు తొలగిస్తామన్నారు.



# ఆర్టీసీ కాంప్లెక్స్‌లో తల్లిపాలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం



శ్రీకాకుళం, అక్టోబర్ 4 (వార్త): :జిల్లాలో ఉన్న అన్ని ఆర్టీసీ కాంప్లెక్స్ ల్లో తల్లి పాలు పట్టే ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సూచించారు. శ్రీకాకుళం పర్యటనలో ఉన్న సీతారాం పట్టణ ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో గల రీజినల్ మేనేజర్ కార్యాలయంలో జిల్లా ప్రజా రవాణా అధికారి విజయ కుమార్ నేతృత్వంలో జిల్లాలో గల వివిధ ఆర్టీసీ డిపోల మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో సీతారాం సుప్రీం కోర్టు నిబంధనలు అనుసరించి జిల్లాలో ఇప్పటి వరకు కాంప్లెక్స్ ల్లో ఎన్ని తల్లి పాలు కేంద్రాలు ఏర్పాటు చేశారు,ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారో వివరాలపై ఆరా తీశారు, జిల్లాలో ఎంత మంది విద్యార్థులు బస్ పాస్ లు వినియోగిస్తున్నారు,వారిలో బాలురు,బాలికలు ఎంత మంది ఉన్నారు,సంభందిత లెక్కలుపై రికార్డులు సమర్పించాలని సూచించారు,అలాగే కాంప్లెక్స్ ల్లోనూ,పరిసర ప్రాంతాల్లో బాల కార్మిక వ్యవస్థ లేకుండా యాజమాన్యం తీసుకుంటున్న చర్యలపై రికార్డులు ఏమైనా ఉన్నాయా,జిల్లా ప్రధాన బస్ కాంప్లెక్స్ ఆవరణలో స్త్రీ,శిశు,సంక్షేమ శాఖ సమన్వయంతో బాలల హక్కులు,వారి సంక్షేమానికి సంబంధిత ప్రచార హోర్డింగ్ లు,అతికించిన వాల్ పోస్టర్లు వివరాలు, వాటిని ఎక్కడెక్కడ అమర్చారో ఆయా వివరాలపై అడిగి తెలుసుకున్నారు,వివిధ డిపోల పరిధిలో విద్యార్థులకు సరిపడినన్ని బస్ లు నడుపుతున్నారా,ఇంకా సమకూర్చాలని జిల్లా వ్యాప్తంగా అందిన విజ్ఞప్తులు ఎన్ని,పరిష్కరించినవి,పరిష్కరించాల్సినవి ఎన్ని అన్నదానిపై పూర్తి వివరాలు కమిషన్ కు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు,గంజాయితో పాటు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా జరగకుండా డ్రైవర్లు,కండక్టర్లుకు ఎటువంటి అవగాహన కార్యక్రమాలు ఇంతవరకు చేపట్టారో ఆయా వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు,నియమ నిబంధనలు అనుసరించి ఆర్టీసీ యాజమాన్యం జిల్లాలోని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఇతర శాఖల సమన్వయంతో విరివిగా ప్రచార,ప్రసార సాధనాలు వినియోగంలోకి తీసుకొని శత శాతం బాలల హక్కుల పరిరక్షణ జిల్లాగా శ్రీకాకుళాన్ని తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు,బాలల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని విరివిగా స్కూల్ బస్ లు ఏర్పాటుకు సహకరించాలని కోరారు. జిల్లా ఐ.సి.డి.ఎస్.ప్రోజెక్ట్ డైరెక్టర్ బి.శాంతిశ్రీ మాట్లాడుతూ ఆర్టీసీ అధికారుల సమన్వయం,సహాయ సహకారాలతో బాలల హక్కుల పరిరక్షణకు చేయి,చేయి కలిపి చక్కని ఫలితాలు సాధిద్దామని అన్నారు. జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి ఏ.విజయ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు,సూచనలు అనుసరించి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోల్లో విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహణతోపాటు, తమ పరిధిలో లేని అంశాలను నిల్లా,రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా ప్రణాళికతో అడుగులు వేస్తామని అన్నారు. ఈ సమీక్షలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ శ్రీలక్ష్మి,సభ్యులు గన్నెప్పుడు,వి.రమణ మూర్తి,జిల్లా బాలల సంరక్షణ అధికారి కె.వి.రమణ,ఆర్టీసీ డిపో మేనేజర్ లు అమర్ సింహుడు, కె.ఆర్.ఎస్.వర్మ, శ్రీనివాస్, నాయుడు, పి.ఓ.ఐ.సి.మెట్ట మల్లేశ్వర రావు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు

# నిత్యావసరాలు అందజేత



శ్రీకాకుళం, అక్టోబర్ 4 (వార్త): గత సెప్టెంబర్ నెలలో విజయవాడ" నందు బుడమేరు" ప్రతిసారి ప్రాంతాల్లో నివసిస్తున్న ఆర్టీసీ ఔట్సోర్సింగ్ కార్మికులు దాదాపు 80 మంది పైచిలుకు కార్మికులు నిరాశ్రయులయ్యారని వారిని ఆదుకునేందుకు ఆర్టీసీ ఔట్సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా అసోసియేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, జిల్లా కమిటీ అధ్యక్షులు, కార్మికులు అందరి సహకారంతో, "ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు ఇచ్చి వారికి సహకరించాలని ఆలోచనతో ముందడుగు వేయడం జరిగింది. ఈ సహాయ కార్యక్రమానికి రవాణా సహాయాన్ని అందించిన శ్రీకాకుళం జిల్లా, డీపీటీఓ ఏ.విజయ్ కుమార్, శ్రీకాకుళం 1 డిపో డీఎం అమరసింహం, శ్రీకాకుళం 2 డిపో డీఎం శర్మ, డిపో సీఐ రమేష్, పి.ఆర్.ఓ సుమన్, తదితర అధికారులుకు రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి .పి.నానాజీ, జిల్లా అధ్యక్షులు రమణ, జిల్లా సెక్రెటరీ-త్రినాథ్, రిటైర్డ్ సంఘ అధ్యక్షులు శర్మ, అప్పారావు, 2 డిపో కార్యదర్శి బాబు రావు, ఔట్సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి ముత్యాలరావు, జిల్లా అధ్యక్షులు డి కిరణ్ కుమార్, జిల్లా ట్రెజరీ ఆర్ నవీన్ కుమార్,జిల్లా సెక్రెటరీ పి సంతోష్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి కృష్ణ, అనిల్ కుమార్ , కేశవ , మోహన్ , శ్రీను , రాము పాల్గొన్నారు.

## సంప్రదాయబద్ధంగా ఊర్మిళాదేవి ఊరేగింపు

మందస, అక్టోబరు 4(వార్త): మంజూష(మందస) సంస్థానాన్ని రాజులు పరిపాలించే కాలం నుంచి వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలు ఈ ప్రాంతంలో కొనసాగుతున్నాయి. దసరా పండగకు ముందు రోజుల్లో జరిగే ఆనవాయితీలు కొనసాగుతున్నాయి. ఊర్మిళాదేవిని ఉమ్మణాదేవి పిలుస్తారు. చలికాలం ప్రారంభం కానున్న రోజుల్లో ఉమ్మణాదేవిని మందసలో ఆచారం ప్రకారం ఊరేగిస్తారు. తాళ్లతో కట్టిన అగ్ని గోళాలను ఊరేగింపులో నిర్వాహకులు తీసుకెళ్తారు. మహాలయ అమవాస్య అనంతరం పాడ్యమి తిదిన ప్రతీ సంవత్సరం అమ్మవారిని వైభవంగా తిరువీధుల కార్యక్రమం నిర్వహిస్తారు. లింగాలచెరువు నుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపు మందస పట్టణంలోని శ్రీరాజావారి కోటకు వెళ్లి, అక్కడి నుంచి మళ్లీ లింగాల చెరువు వద్దకు తీసుకెళ్తారు. దీనిని చలిదేవతకు ఆహ్వానం పలకడమని కూడా చెబుతారు. కాలాన్ని దేవతలతో గుర్తించడం ఆదిమ సమాజం నుంచి వస్తున్న ఆచారంగా పెద్దలు, నిర్వాహకులు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## 'పొడ తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు'



పోలాకి, అక్టోబర్ 4 (వార్త): ఖరీఫ్ సీజన్లో చేపడుతున్న వరి సాగులో పొడ తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలను చేపట్టాలని వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు నీలవేణి, అనుష తెలిపారు. శుక్రవారం పోలాకి మండలం గొల్లలవలస, కుసుమ పోలవలస పంచాయతీలలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో భాగంగా వారు పాల్గొన్నారు. రైతులకు పలు సూచనలు చేశారు.

## పోలీసులు ప్రజలతో
# కలిసిమెలసి ఉండాలి
### డీఎస్పీ రాఘవులు








వంగర, అక్టోబర్ 4 (వార్త): పోలీసులు ప్రజలతో మమేకమవ్వాలని, పోలీసులను చూసి ప్రజలు భయపడే పరిస్థితి ఉండకూడదని, పోలీసులు ప్రజలేనని ఆ విధంగా పనిచేయాలని చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు కోరారు. శుక్రవారం వంగర మండలంలోని లక్షింపేట ఎస్సీ హత్యకేసు వాయిదా సందర్భంగా వచ్చారు. అనంతరం ఆయన లక్ష్మింపేట పరిస్థితులు, స్థితిగతులపై ఆరా తీశారు. అనంతరం వంగర పోలీసు స్టేషన్ను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన పోలీసులకు పలు సూచనలు చేశారు. పోలీసులు ప్రజలతో కలసి మెలసి ఉండాలని పలు సూచనలు చేయడంతో పాటు. ప్రజలకు అవగాహన, సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. విధుల్లో ఉన్న సమయంలో మహిళల రక్షణ, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ చట్టాలు, డయల్ 112బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, అంటరానితనం, సోషల్ మీడియా , సైబర్ క్రైమ్ ద్వారా జరుగుతున్న నేరాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సోషల్ మీడియా ద్వారా ఎవరైనా అపదలో ఉన్నారని తెలిసినప్పుడు పైఅధికారికి తెలియజేసి వెంటనే స్పందించి సహాయం అందించాలన్నారు. కమ్యూనిటీ పోలిస్ విధానంలో ముందుకు సాగాలన్నారు. ప్రజల క్షేమం కోసమే, రక్షణ కొరకు పోలీస్ వ్యవస్థ నిర్మితమైనట్లు తెలియజేయాలన్నారు. పోలీస్స్టేషన్కు వచ్చే వారు సమస్య చెప్పేటప్పుడు మర్యాదగా మాట్లాడి సమస్య పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముందుగా లక్ష్మింపేట గ్రామంలో శాంతిభద్రతలపై ఆరా తీశారు.అనంతరం కోర్టు వాయిదా తదుపరి వంగర పోలీస్ స్టేషన్ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. వంగర మండలం పరిస్థితులను ఎస్ఐ షేక్ శంకర్ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రాజాం రూరల్ సీఐ హెచ్.ఉపేంద్ర రావు, ఎస్ఐ షేక్ శంకర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మహిళ కార్మికులకు చీరల పంపిణీ



శ్రీకాకుళం అక్టోబర్ 4 (వార్త): శ్రీకాకుళం పట్టణంలోని నానుబాల వీధిలో వెలసిన ప్రముఖ దేవాలయం శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవాలయంలో దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగా బాల త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. సహస్ర పుష్పార్చన ప్రత్యేక పూజ నిర్వహించామని ఆలయ ప్రధాన అర్చకులు ఆరవల్లి సూర్యనారాయణ శర్మ, ఫణి శర్మలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద మున్సిపల్ కార్మికులకు 108 చీరల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్రావు, హెల్త్ ఆఫీసర్ సుధీర్, చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఊర్వశి సిల్క్స్ అధినేత దేవరశెట్టి ప్రదీప్, కాంచనలత దంపతుల సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, ఎంతోమంది పేదలకు ఉచితంగా బట్టలు పంపిణీ కార్యక్రమంలో వీరు ముందు ఉంటారని, సామాజిక కార్యక్రమాలతో పాటు భక్తి కార్యక్రమాల్లో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తారని అమ్మవారు ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని సూర్యనారాయణ శర్మ తెలిపారు. ప్రతిరోజు అమ్మవారి దేవాలయంలో వివిధ రూపాలలో అమ్మవారి దర్శనం తో పాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అమ్మవారి కరుణా కృపకు పాత్రులు కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితోపాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ విద్యార్థులకు ఇంటర్న్షిప్
# శిక్షణా తరగతులు



పాతపట్నం, అక్టోబర్ 04, (వార్త): పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రహరాజుపాలెం గ్రామం నందు ఏపీ సమగ్ర శిక్ష 10వ తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ విద్యార్థిని, విద్యార్థులకు వోకేషనల్ విద్యలో భాగంగా ఐటీ, ఐటీఈఎస్ విభాగంలో 10 రోజులపాటు దసరా సెలవులలో మీసేవ, టైపు అండ్ జిరాక్స్, కంప్యూటర్ జాబ్ వర్క్స్, ఇంటర్నెట్ సెంటర్స్, ఫోటో స్టూడియోస్, ఫ్లెక్సీ బ్యానర్ సెంటర్స్, కంప్యూటర్ ఇన్స్టిట్యూట్స్, ప్రింటర్ కేర్ అండ్ హార్డ్వేర్ సెంటర్స్,. పాతపట్నం, పర్లాకిమిడి నందు రోజుకు ఎనిమిది గంటల చొప్పున ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు ఇంటర్న్షిప్ శిక్షణ తరగతులు ఒకేషనల్ ట్రైనర్ వై.నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఇంటర్న్షిప్ పర్యవేక్షణకు ఐసిఏ (వి టి పి) కోఆర్డినేటర్ జి.శంకర్రావు పర్యవేక్షించడం జరిగినది. ఒకేషనల్ కోర్సులో ద్వారా నైపుణ్యత సాధించిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కోఆర్డినేటర్ జి.శంకర్రావు తెలియజేశారు. ఒకేషనల్ కోర్సులు అభ్యసించిన పూర్వ విద్యార్థులకు, ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా లభించాయని ప్రిన్సిపల్ కె.వి రత్నకుమారి పునరుద్ఘాటించారు.

## లింగాలపాడులో జననపూర్వ సర్వే



జలుమూరు, అక్టోబర్ 4 (వార్త): జలుమూరు మండలం లింగాలపాడు గ్రామంలో శు క్రవారం హెచ్ఎస్ చిరంజీవులు ఆధ్వర్యంలో జనన పూర్వ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టామన్నారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ధనలక్ష్మి, ఎంఎల్హెచ్పి రూప, హెచ్ఏ రవి, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బారువ స్టేషన్లో రైళ్లకు హాల్ట్ ఇవ్వాలి



బారువ, అక్టోబర్ 4 (వార్త): బారువ రైల్వే స్టేషన్లో పలు రైళ్లు ఆగాలని శుక్రవారం భువనేశ్వర్లో ఖుర్దా రోడ్డులో జరిగిన డివిజనల్ ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఈస్ట్ కోస్ట్ జనరల్ మేనేజర్ మరియు డిఆర్ఎంలకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇచ్ఛాపురం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ బాబు ద్వారా రైల్వే స్టేషన్ యూజర్ కమిటీ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. బారువా రైల్వే స్టేషన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిఎస్పి ప్రసాద్, సభ్యులు కట్టా సూరి ప్రకాష్, మద్దు కుమార్ రాంబుడ్డి గణపతి, రత్నాల శ్రీనివాసరావు, సంగారు లక్ష్మీనారాయణ, ఉత్తరాల బ్రహ్మానందం, మర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు. జనరల్ మేనేజర్, డిఆర్ఎం స్పందించి సాధ్యమైన తొందరగా రైలు ఆపడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా కేంద్రమంత్రివర్యులకు శాసనసభ్యులకు బారువా రైల్వే స్టేషన్ యూత్ కమిటీ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎస్పీని కలిసిన డిసిఆర్బి ఇన్స్పెక్టర్



శ్రీకాకుళం, అక్టోబర్ 4 (వార్త): సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా క్రైమ్ రికార్డు బ్యూరో ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన జి.శ్రీనివాస రావు శుక్రవారం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డిని శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. శ్రీనివాస రావు విశాఖపట్నం రేంజ్ విఆర్ నుంచి ఈ రోజు శ్రీకాకుళం జిల్లా డిసిఆర్బి ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు.

## సన్ రైజ్ స్కూల్ మూర్తికి డాక్టరేట్ ప్రదానం

శ్రీకాకుళం, అక్టోబర్ 4 (వార్త): నగరంలోని అరసవల్లిలో కొనసాగుతున్న సన్ రైజ్ స్కూల్ కరెస్పాండంట్ పొట్నూరు వెంకట రమణ మూర్తి కు డాక్టరేట్ లభించింది. విద్యా రంగంలో రమణ మూర్తి అందిస్తున్న సేవలకు గాను అమెరికాకు చెందిన డే స్ప్రింగ్ అంతర్జాతీయ విశ్వ విద్యాలయం ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా అరుకు లో గురువారం జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆమోస్ జేమ్స్ ఈ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. రమణ మూర్తి కి డాక్టరేట్ ప్రదానం పట్ల అప్పుస్మా జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు బి.లక్ష్మణ రావు, మోహనరెడ్డి లు అభినందనలు తెలిపారు

